ప్రతి ఎకరాకూ సాగునీరిస్తాం




నీటిని వదులుతున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్, గేట్లు ఎత్తడంతో పరవళ్లు తొక్కుతూ తలుపుల మండలానికి వెళ్తున్న కృష్ణాజలాలు

కదిరి అర్బన్: తలుపుల, ఎన్పీకుంట మండలాల్లో ప్రతి ఎకరాకూ సాగు నీరందిస్తామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం కదిరి మండలం పట్నం వద్ద హంద్రీ–నీవా గేట్లు ఎత్తి తలుపుల, ఎన్పీకుంట మండలాలకు కృష్ణా జలాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల కోసం ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రైతుల కళ్లలో నేడు ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. రెండు రోజుల్లో తలుపుల మండలానికి జలాలు చేరుకుంటాయన్నారు. అడిగిన వెంటనే నీటిని విడుదల చేసేందుకు అంగీకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరి, తలుపుల ఎంపీపీ రఫినాయక్, ఉపసర్పంచ్ డీకే కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డి, సాదిక్‌బాషా, సాదత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తలతో సమావేశం

తనకల్లు: మండ్లిపల్లి మిట్ట వద్ద ఉన్న ఎస్‌ఎంఎస్ ఫంక్షన్ హాలులో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ ఆధ్వర్యంలో గురువారం) కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

నల్లచెరువు: అల్లుగుండు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆటో మౌలా (45) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన ఇదయతుల్లాను పరామర్శించి వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేశారు.

మూడోసారి వైఎస్సార్‌సీపీ గెలవాలి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో కదిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వార్డు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడప గడపకూ వెళ్లి జగన్ సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పాలన కోసం ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, సాదత్, పరికి సాదిక్, వేమల ఫయాజ్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, కౌన్సిలర్లు షబ్బీర్, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు సమీర్‌ఖాన్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

ఎన్పీ కుంట: వచ్చే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పిలుపునిచ్చారు. బుధవారం ధనియానిచెరువు పంచాయతీ డి.కొత్తపల్లిలో అదే గ్రామానికి చెందిన శిల్పారెడ్డి ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సమన్వయకర్తతో పాటు సీఈసీ సభ్యులు పూలశ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, సాదత్ అలీఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జగన్ పాలనలో జరిగిన మేలును ప్రజలకు వివరించి 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని పిలుపునిచ్చారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

డి.కొత్తపల్లికి చెందిన శిల్పారెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ సాదరంగా వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, మాజీ కన్వీనర్ పాలగిరి బాబాఫక్రుద్దీన్, వాటర్‌షెడ్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, అల్లాబక్షు, నిజాం, కుల్దీప్‌రెడ్డి, బావాజీయాదవ్, కళ్యాణ్‌రెడ్డి, రామచంద్ర, కిష్ట, సలీం, రామాంజులునాయుడు, విశ్వనాథరెడ్డి, సోషల్‌మీడియా మండల కన్వీనర్ రెడ్డప్ప, కో కన్వీనర్ అక్బర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ఎంఐఎం మద్దతు

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీకి ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎంఐఎం నియోజకవర్గ సమన్వయకర్త అక్బర్‌ఖాన్ ప్రకటించారు. బుధవారం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, నాయకులు సాదత్ అలీఖాన్, టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణలు అక్బర్‌ఖాన్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరగా.. అందుకు అక్బర్‌ఖాన్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షబ్బీర్, న్యాయవాది ఫైజుల్లా, ఎజాజ్, ఇమ్రాన్, నౌషాద్, జిలాన్, ఫైజ్‌ఖాన్, ఎంఐఎం నాయకులు జావీద్‌ఖాన్, సనావుల్లా, నూర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం

• మున్సిపల్ చైర్మన్ ఓబులపతి



వాహనాలను ప్రారంభిస్తున్న చైర్మన్, తదితరులు

పుట్టపర్తి రూరల్: మున్సిపల్ పరిధిలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తున్నట్లు చైర్మన్ తుంగ ఓబులపతి తెలిపారు. చెత్త తరలింపునకు కేటాయించిన పది క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) ఇ–వాహనాలను బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో చైర్మన్ ప్రారంభించారు. రెండు వార్డులకు ఒక వాహనం చొప్పున వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిల్ విప్ సాయి గీత, సభ్యులు చెరువు భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ రఫీ, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లి స్ప్రేస్ కళాశాలలో బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ బ్యాంకు సేవల గురించి విద్యార్థులకు వివరించారు. పబ్లిక్ చార్జింగ్ పోర్ట్స్, పోర్టబుల్ చార్జింగ్ వాల్‌ను వాడకూడదన్నారు. అలా పెట్టుకుంటే వారి అకౌంట్‌లోనుంచి సైబర్ మాయగాళ్లు డబ్బు కొట్టేసే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యతపై ముద్రించిన పోస్టర్లను విడుదల చేశారు.

కూలీ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శివానగర్‌కు చెందిన వెంకటరాముడు అనే కూలీ బుధవారం తిక్కస్వామి దేవాలయ సమీపాన పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనారోగ్యంతో విసిగిపోయి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట



కళాశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తలుపుల: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే సిద్దారెడ్డి తెలిపారు. తలుపుల కేజీబీవీ ఆవరణలో ఇంటర్ విద్య కోసం రూ.1.02 కోట్ల వ్యయంతో నిర్మించిన జూనియర్ కళాశాల భవనాన్ని ఎస్‌ఓ మోహనమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 'నాడు–నేడు' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు మెరుగుపరిచి.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బోధన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు వెంకట్రాముడు, విజయ్ కుమార్, సర్పంచ్‌లు సుగుణమ్మ, వెంకటనారాయణ, వెంకటపతి నాయుడు, మాజీ సర్పంచ్‌లు చెన్నకృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పయాజ్ అహమ్మద్, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, నాయకులు రాజగోపాల్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, లోకనాథరెడ్డి, జగన్‌రెడ్డి,పణిరెడ్డి, షంషీర్, హరినాథరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



ధర్మవరంలో నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు




ఓడీసీలో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎంఈఓ రమణ, బెస్ట్ యూనివర్సిటీలో నమూనాల ప్రదర్శన

బత్తలపల్లి: మానవాళి అభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకమైనదని ఎంఈఓలు చాముండేశ్వరి, సుధాకర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బత్తలపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, ముష్టూరు ప్రాథమికోన్నత పాఠశాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తయారు చేసిన సైన్సు ప్రాజెక్టులు, నమూనాలు ప్రదర్శించారు. విద్యార్థి దశ నుంచే ప్రయోగాలు చేస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓలు సూచించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

పుట్టపర్తి: కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. డీఈఓ మీనాక్షి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను తిలకించారు. విద్యార్థులు నిఖిల, ప్రతాప్, బాబురెడ్డి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

వైజ్ఞానిక రంగంలో రాణించేలా తీర్చిదిద్దాలి

ధర్మవరం అర్బన్: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం ప్రోత్సహించి, వైజ్ఞానిక రంగంలో రాణించేలా తీర్చిదిద్దాలని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ నిర్మలా జయచంద్రారెడ్డి తెలిపారు. ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వినూత్నరీతిలో వైజ్ఞానిక ప్రదర్శన చేశారు.

- కొత్తపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను టీచర్లు పెద్దారెడ్డి, చంద్రశేఖర్ పర్యవేక్షించారు.
- పట్టణంలోని లయోలా ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి సైన్స్‌ఫేర్‌కు హాజరై విద్యార్థుల సైన్స్‌ప్రాజెక్టు నమూనాలు తిలకించారు.

సైన్స్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో సైన్స్‌దే కీలక పాత్ర అని, దేశ అభివృద్ధి సైన్స్‌పైనే ఆధారపడి ఉంటుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జేవీవీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

ఆకట్టుకున్న సైన్సు ఎగ్జిబిషన్

ఓడీచెరువు : మండలకేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో బుధవారం సైన్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంఈఓ రమణ ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టు నమూనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ ఫక్రుద్దీన్, కరస్పాండెంట్ సైరాబాను, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు.

శాస్త్రవేత్తలుగా ఎదగాలి

నల్లమాడ: విద్యార్థులు బాగా చదివి శాస్త్రవేత్తలుగా ఎదగాలని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కనుముక్కల లక్ష్మన్న ఆకాంక్షించారు. బుధవారం రెడ్డిపల్లి ఉన్నతపాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు ప్రదర్శించారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

కదిరి అర్బన్: పట్టణంలోని షిరిడీసాయి హైస్కూల్‌లో బుధవారం సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ హాజరయ్యారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని విశ్వభారతి పాఠశాలలో సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ సింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ భావి శాస్త్రవేత్తగా ఎదగాలని సూచించారు. ఎనుములవారిపల్లి పాఠశాలలోనూ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

సమాజాభివృద్ధికి సైన్స్ అవసరం

పుట్టపర్తి అర్బన్: వ్యవసాయం, పశుపోషణ తదితర రంగాలతో పాటు సమాజాభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని బెంగళూరు వెటర్నరీ కళాశాల డీన్ డాక్టర్ బీఎస్‌వీ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఎస్‌వీ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితం సైన్స్‌తో ముడిపడి ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ఎస్‌ఓస్ బిలిగి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ

తనకల్లు: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ అధికారులతో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంప్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఆర్డీఓ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శోభాసువర్ణమ్మ, ఏఎస్‌ఐ నరసింహులు, వీఆర్‌ఓ మహేష్ పాల్గొన్నారు.

సెర్ప్ డీపీఎంకు ఘన వీడ్కోలు



నాగరాజు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్: ఉద్యోగ విరమణ పొందిన సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డీపీఎం) నాగరాజుకు బుధవారం డీఆర్‌డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. డీఆర్‌డీఏ పీడీ నరసయ్య మాట్లాడుతూ నాగరాజు శేష జీవితం సుఖమయంగా సాగిపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీపీఎం ఫైనాన్స్ రామిరెడ్డి, డీపీఎం ఎల్‌హెచ్ రామమోహన్, డీపీఎం చేయూత రమణప్ప, యూనియన్ నాయకులు రామేశ్వరరెడ్డి, రామమోహన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సిద్దగంగమ్మ, వీరాస్వామి, సత్యనారాయణ, గంగాధర్, మల్లికార్జున, మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వలంటీర్ల పాత్ర కీలకం



బుచ్చయ్యగారిపల్లిలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

పుట్టపర్తి: ప్రభుత్వ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర ఎంతో కీలకమైందని సచివాలయాల మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి అన్నారు. వారు బుధవారం ఆయా సచివాలయాల కన్వీనర్లు, తదితరులతో కలిసి బుక్కపట్నంలో వలు సచివాలయాల పరిధిలో వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు మరింత వేగంగా తీసుకుపోవాలని వలంటీర్లకు సూచించారు.

చిన్నారులు, గర్భిణులకు టీకాలు

తాడిమర్రి: మండలంలోని ఎం.అగ్రహారం, పెద్దకోట్ల, కునుకుంట్ల, దాడితోట, పిన్నదరి, చిల్లవారిపల్లి, నార్సింపల్లి, చిన్నచిగుళ్లరేవు తదితర గ్రామాల వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లలో బుధవారం చిన్నారులకు బీసీజీ, డీపీటీ, పెంటా, హెపటైటీస్ బీ తదితర టీకాలు వేశారు. అలాగే గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

విద్యుదాఘాతంతో ఆవుకు గాయాలు

గాండ్లపెంట: తాళ్లకాల్వ రైతు జగన్‌మోహన్‌కు చెందిన ఆవు బుధవారం గ్రామ సమీప పొలంలో మేతకోసం వెళ్లి ఎల్‌టీ లైను స్తంభాన్ని తాకగానే విద్యుదాఘాతానికి గురై గాయపడింది. విషయం తెలుసుకున్న ఏఈ విశ్వనాథ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేస్తామన్నారు.

సమన్వయ కర్తను కలిసిన సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి



మక్బూల్ అహ్మద్‌ను సన్మానిస్తున్న రవికుమార్‌రెడ్డి

నల్లచెరువు: వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మండెం రవికుమార్‌రెడ్డి బుధవారం కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, ఆనంద్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకటశివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, ఖాదర్‌వలి, బికారిసాబ్, నరేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

నేడు కురుమాలలో ప్రచారం

నల్లమాడ: కురుమాల పంచాయతీలోని కురుమాల, గంగాపురం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సూర్యనారాయణ తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శుభకార్యం

నల్లమాడ: నల్లమాడకు చెందిన వాసుదేవరెడ్డి కుమార్తె ఇందురెడ్డి వివాహం భరత్‌రెడ్డితో బుధవారం పుట్టపర్తి సమీపంలోని మహి శ్రీనివాస కల్యాణ మండపంలో జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి, రెస్కో మాజీ చైర్మన్ దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ, నాయకులు ఎస్.ఆదినారాయణ రెడ్డి, అరవిందరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పర్యటన

రామగిరి: మండలంలోని పేరూరులో గురువారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పర్యటిస్తున్నట్లు సర్పంచ్ రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పేరూరు సమీపంలోని కురుగుండ్ల కాలనీలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

అమడగూరు: శీతిరెడ్డిపల్లి సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 124 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 98 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు.

నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

కనగానపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమీపంలోని నాలుగు రోడ్ల కూడలి పక్కన గురువారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు మండల దళిత సంఘం నాయకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ విగ్రహావిష్కరణకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

నేడు భవనాల ప్రారంభం

గాండ్లపెంట: వేపరాలలో రూ.84 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల లోకేశ్వరరెడ్డి తెలిపారు.

ఉత్సవాలకు విరాళం



విరాళం అందజేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

తాడిమర్రి: చిల్లవారిపల్లి శ్రీకాటి కోటేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి రూ.20 వేల విరాళాన్ని గ్రామస్తులకు అందించారు.

పంట రుణాలు రెన్యూవల్ చేసుకోండి

ధర్మవరం రూరల్: గొట్లూరు సింగిల్ విండో సొసైటీలో తీసుకున్న పంట రుణాలను రైతులు మార్చి 31లోపు రెన్యూవల్ చేసుకుని ప్రభుత్వం నుంచి అందే రాయితీలను పొందాలని సొసైటీ అధ్యక్షుడు దర్శనమల గోపాల్‌రెడ్డి, సొసైటీ మేనేజర్ ఎస్.నారాయణస్వామి తెలిపారు.

పరుషకు ఏర్పాట్లు

ముదిగుబ్బ: మహాశివరాత్రిని పురస్కరించుకుని బి.కొట్టాలలో నిర్వహించే వీరనారాయణస్వామి పరుషకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపీపీ ఆదినారాయణ బుధవారం ఏర్పాటు పనులను పరిశీలించారు.

ఘనంగా టైలర్స్ దినోత్సవం

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఆనంద్ లేడీస్ టైలరింగ్ షాపులో బుధవారం అంతర్జాతీయ టైలరింగ్ దినోత్సవాన్ని మహిళా టైలర్లు ఘనంగా జరుపుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ఉపాధి పనుల పరిశీలన

ఓడీచెరువు : మామిళ్ళకుంట్లపల్లి, మిట్టపల్లి పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ విజయ ప్రసాద్ బుధవారం పరిశీలించారు.

నేటి నుంచి దర్గా ఉరుసు

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు దర్గా మసీదులో హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి 121వ ఉరుసు మహోత్సవం గురువారం ప్రారంభం కానుంది. మూడు రోజులపాటు ఉరుసు మహోత్సవాలు ఉంటాయని ముతవల్లులు అతావుర్ రహిమాన్, రవూఫ్ తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

రామగిరి: మండలంలోని పెనుబోలుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పక్కీర్‌రెడ్డి (70) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాబా

ధర్మవరం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జేఏసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాబా ఫక్రుద్దీన్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోగుల మూర్తి, అసెంబ్లీ కన్వీనర్ మహమ్మద్ సలీమ్ తెలిపారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడుగా బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులుగా షాన్‌వాజ్, నియోజకవర్గ అధ్యక్షులుగా నవాజ్, ఉపాధ్యక్షులుగా పవన్, లక్ష్మన్న, దుర్గేష్ ఎంపికయ్యారు.

3న ఉచిత వైద్య శిబిరం

అమడగూరు: మహమ్మదాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మార్చి మూడో తేదీన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సహకారంతో బెంగళూరు సప్తగిరి ఆస్పత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు మల్లికార్జున, లక్ష్మీనారాయణరెడ్డి, మీసాల నాగరాజు, రంగారెడ్డి తెలిపారు.

వేరుశనగ పంటకోత ప్రయోగం

ఎన్పీకుంట: రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగకు సంబంధించి మండల వ్యవసాయ శాఖ అధికారి లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పంటకోత ప్రయోగం నిర్వహించారు. జౌకల రైతులు ఉత్తారెడ్డి, లక్ష్మమ్మల పొలాల్లో నిర్వహించిన పంటకోత ప్రయోగాల్లో 15 కిలోల నుంచి 15.4 కిలోల దిగుబడి వచ్చింది. ఎకరాకు సరాసరి 1,680 కిలోల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది ప్రత్యూష, సున్నుబాషా, రైతులు పాల్గొన్నారు.

3న ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: ధర్మవరంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కడప పుష్పగిరి కంటి ఆస్పత్రి వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలను బుధవారం స్థానిక స్వాతి క్లినిక్‌లో వారు విడుదల చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

బత్తలపల్లి: ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం కోటా కింద ఒకటో తరగతిలో ప్రవేశం కోసం విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గాల పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సుధాకర్ తెలిపారు. దరఖాస్తులను సచివాలయంలో గానీ, ఆన్‌లైన్‌లో గానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చిన్నారిపై వీధి కుక్క దాడి



ధర్మవరం అర్బన్: పట్టణంలోని శాంతినగర్‌లో బుధవారం సాయంత్రం ఓ చిన్నారిని కుక్క కరవడంతోపాటు ఈడ్చుకెళ్లిన ఘటన కలకలం రేపింది. వివరాలిలా ఉన్నాయి. శాంతినగర్‌కు చెందిన ఇమ్రాన్ కూతురు సమీర ఇంటి దగ్గర నడుచుకుంటూ వస్తుండగా అటుగా వచ్చిన కుక్క దాడి చేసింది. చిన్నారి చేతిని నోట కరచుకుని కొంతదూరం ఈడ్చుకెళ్లింది. స్థానికులు గట్టిగా కేకలు వేయడంతో వదిలేసి పారిపోయింది. ఓ ఇంటికి అమర్చిన సీసీ కెమెరాల్లో రికార్డయిన కుక్కదాడి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.